కోరిన వరుడు

వాకాటి పాండురంగరావు

"ఏవిటే అది? అదేమో దావి కిష్టం వచ్చినట్లల్లా వాగుతుంటే నీవూ దాంతోబాటు దూకుతున్నావ్! అతగాడు ఇప్పుడు ఎక్కడున్నాడో, ఏమో? చేతిలో వెన్న వుంచుకుని నేతికోసం వూరంతా తిరిగినట్టవుతుంది మన కథ. అందుకనే మునుపు యుక్తవయసు రాగానే ఎవడికో కట్టబెట్టేసేవారు. ఈ కాలంలో వీళ్ళు బి ఏ లూ, బి ఎస్ సి లూ చదవడమూ చాలు, నాలాగు తండ్రులు తిరగలేక అవస్థ పడడమూ చాలు" అని తమ బాధనంతా వెళ్ళబుచ్చారు రాఘవయ్యగారు.

నాలుగు రోజులనుండీ ఇంట్లో ఒక్కటే రగడ. కారణం - కుమారి లీల బి ఎస్ సి.! రాఘవయ్యగారి ముద్దు కొమరిత; బంగారు బొమ్మ. లీల బి ఎస్ సి పూర్తిచేసినపుడే, ఆమె మేనత్తకొడుకు రామం ఎంజినీరింగ్ పాసయ్యాడు. జాతకాలు జతగా, జాగ్రత్తతో పరిశీలింపబడినై "ఆహా! అద్భుతమైన పొందిక!" అన్నారు జోస్యులు. రాఘవయ్యగారు పెళ్ళి బడ్జెట్ వేయడంలో మునిగిపోయారు.

అప్పుడనగా అప్పుడు, ఆయన సతీమణి పరుగెత్తుకొచ్చి "ఏవండోయ్! దాని మాట విన్నారా? రామాన్ని పెళ్ళాడదట. రెండేళ్ళ క్రితం మన పక్కింట్లో సబ్ - జడ్జీగా రుండేవారే - ఆయన అబ్బాయి చంద్రశేఖరం తెలీదూ? అతణ్ణి తప్ప మరొకణ్ణి పెళ్ళాడదట మన లీల" అంది.

"భేష్! బలే బాగుంది. నిశ్చితార్థం రోజున చెప్పకుండా నీ కూతురు ముందు జాగ్రత్తతో ఇప్పుడే చెప్పింది. చాల తెలివి గలదిలే! ఆ అబ్బాయీ వాళ్లూ ఇప్పుడెక్కడున్నారో? అతడేం చేస్తున్నాడో? ఏం? మన రామానికి ఏం తగ్గిందట? అందం లేదా? చదువు లేదా? ఆస్తికేం తక్కువా? ఒహవేళ ఆ అబ్బాయి చంద్రశేఖరానికి ఈపాటికే పెళ్ళయివుంటే ఏం చేస్తుందట ఈ బుద్ధిమంతురాలు? వెధవ చిత్తపుస్తకాలు చదవడమూ దరిద్రపు సినిమాలు చూడడమూ; - వీటి ఫలితమే ఈ ప్రేమా పెటాకులూను" అని విసుక్కున్నారు రాఘవయ్యగారు.

నాలుగు రోజులనుండీ ఇలాగే రామ రావణ యుద్ధం జరుగుతోంది ఇంట్లో. లీల ఈ కాలపు యువతి; అందులోనూ బి. ఎస్ సి! పట్టుదలా, మొండివాదనా లేకుండా వుంటుందా? స్త్రీలకనే భగవంతుడు ప్రత్యేకంగా సృష్టించిన 'కన్నీరనే' ద్రవపదార్థం ధారావాహినిగా దొరలిపారింది. ఈ ప్రవాహవేగానికి తట్టుకోగల పాషాణహృదయం, అందులోనూ తండ్రి మనసూ వుంటుందా?

"నీకు మేలుచేయాలనే మా వుద్దేశం. ఆ తర్వాత నీ ఇష్టం" అని రాఘవయ్యగారు సబ్ జడ్జీగారికోసం దేశమంతా గాలించారు. ఆయన అడ్రసు కనిపెట్టడానికి నాలుగు పెళ్ళిళ్ల ప్రయత్నం కావలసి వచ్చింది. కడపట ఆయన నాగపూరులో కలెక్టరుగా వున్నాడని, ఆయన కుమారుడు చంద్రశేఖరం ఎం. ఏ పాసయి ఢిల్లీ సెక్రటేరియట్‌లో 'అసిస్టెంటు సెక్రటరీ'గా వుంటున్నాడని, అతని కింకా వివాహమవలేదనీ తెలిసింది. రాఘవయ్యకు పోయిన ప్రాణం వచ్చినట్లయింది.

వెంటనే సబ్ జడ్జిగారికి తమ అమ్మాయి ఫొటోనూ, జాతకాన్నీ పంపిస్తూ, అన్నీ సరిపోతే మాఘ మాసంలో ముహూర్తం పెట్టుకుందామని సూచిస్తూ ఒక లేఖ వ్రాశారు. వారం రోజులు తిరక్కముందే తమ కందరికీ ఏలాటి అభ్యంతరమూ లేదనీ, లీలను తామందరమూ ఎరుగుదుము కనుక పిల్లను చూడడంలాటి లాంఛనాలు అనవసరమనీ, పెళ్లి ప్రయత్నాలు జరుపమనీ - తెలుపుతూ జవాబొచ్చింది.

లీల బి ఎస్ సి, హృదయం హైడ్రోజన్ బెలూన్‌లా ఎగిరింది. ఎప్పుడో నాల్గేళ్ళ క్రితం అన్నయ్య కామేశంతోబాటు కలిసి తీయించుకున్న ఫొటోలోని చంద్రశేఖరాన్ని చూసి మురిసిపోయింది లీల. ఆ స్నన్నటి గ్లాస్గోలాల్చీ, మల్లెపూవులాంటి ధోవతి, చిన్న అబ్బాయిలా వున్న మొహం, తన్ను గిలిగింతలు పెడుతున్న చిరునవ్వు. ఆ శేఖరం ఇంకా అవివాహితుడుగా వుండడం తన అదృష్టం కాకపోతే మరేవిటి? బావ రామం అందగాడే. కానీ - తని మొహంలో చంద్రం యొక్క కళా, తీరూ లేవే? రామాన్ని పెళ్ళాడనన్నందున మేనత్తతో కత్తొక్కన తాచులా తిరుగుతోంది. గమనించనట్లు నటించింది లీల.

ముహూర్తానికి ముందురోజు వుదయం. వియ్యాలవారందరూ 'ఎక్స్‌ప్రెస్' లో దిగారు. అందరికీ రాజోపచారాలు జరిగాయి. సాయంత్రం విమానంలో పెళ్ళికొడుకు వచ్చాడు. రాఘవయ్యగారూ, ఆయన కొడుకు కామేశమూ, మేనల్లుడు రామమూ - వెళ్లి శేఖరానికి స్వాగతమిచ్చి ఆయనకు విడిదిలో బస ఏర్పరచారు. విమానాశ్రయానికి లీల పోవడానికి వాళ్లమ్మ అంగీకరించలేదు. అదీకాక ఆయనకు తాను కనపడకుండా వుండి 'సస్పెన్సు' సృష్టించి, హఠాత్తుగా ముహూర్తపు వేళకు కన్పడి 'క్లైమాక్సు' తీసుకురావాలని వూరుకుంది లీల బి ఎస్ సి.

పెళ్లిరోజు, ముహూర్తపు వేళ. పీటమీద పెళ్ళికొడుకు కూర్చుని వున్నాడు. అలంకారాలబరువుచేత వంగిన మెడతో, భారత స్త్రీలకే సహజమైన సిగ్గు ఒక క్షణంసేపు తన్నావరించగా, లీల వంచిన తల యెత్తక వచ్చి పీటలమీద కూర్చుంది. కొంతసేపటికి లజ్జాభారం సడలింది. తలెత్తి ఓరకంటితో చూచింది చంద్రశేఖరాన్ని.

"ఆ...అయ్యయో! ఇదేవిటి? తన హృదయంలో పూజిస్తుండిన ఆ శేఖరం ఏడీ? ట్వీడ్ సూట్‌లో చిక్కుకుని అవస్థ పడు

★ కోరిన వరుడు ★

తున్న ఈ శేఖరం ఫోటోలోని తన అందాల రాజు శేఖరమేనా? ఏనుగులా వున్నాయి కాళ్ళూ చేతులూ! బుగ్గలు వేలాడు తున్నాయి! మెడ అసలే లేదు!"......లీల ఏదో చెప్పరాని వేదనతో తల్లడిల్లింది. ఇందుకేనా తాను మొండిపట్టు పట్టింది? అసలు 'పన్న'లంటే లీల పరిహాసాలాడేది. చంద్రశేఖరానికి లీల మనస్సాగరంలోని తుఫాను ఎలా తెలుస్తుంది? అతడు తేనె తాగిన తుమ్మెదలా ఆనందపారవశ్యంలో వున్నాడు అతి ఉత్సాహంతో శేఖరం ఇలా అంటున్నాడు కాసేపటితో

"భోజనమంటే ఉత్తరదేశంలోనే నోయ్! చక్కగా తిండియొక్క వివిధ రుచులూ, సర్వసౌఖ్యాలూ అనుభవించి మరీ తింటారు మనలా మళ్లీ మళ్లీ ఆ గోంగూరే, ఆ దొండకాయే వేసుకుని ఖాళీ చేయరు. ఆగ్రాకు పేరు రావడానికి ముఖ్య కారణం తాజ్ మహాలే అనుకో. కానీ మెయిన్ రోడ్ చివరనున్న రెస్టారెంట్ కూడా ఆగ్రా ప్రసిద్ధికి కొంత కారణమంటా నేను. దూద్ పేడా, పాసందిలు నేను తినడం ప్రారంభిస్తే ఎప్పుడు ముగిస్తానో నాకే తెలీదు దప తీలయితే డజన్లకొద్దీ కొట్టెయ్యొచ్చు. నీవొకసారి ఆ ప్రక్కకు రావోయ్! మీ నాన్నగారు కూడా గుర్తుపట్టలేని విధంగా బలిసొస్తావు"

"హరి భగవాన్! మునుపటి వాక్చాతుర్యమేమయిందీ? మనిషి లావెక్కితే బుద్ధి మందగిస్తుందన్నమాట నిజమేనా! ఉత్త భోజనప్రియుడుగా తయారయాడే ఈ శేఖరం!" అని లీల లోలోన కుమిలిపోయింది.

"నమస్కారం చేసి లోపలికి వెళ్లొచ్చమ్మా!" అన్న పురోహితుని స్వరం లీలను ఈ లోకానికి లాక్కొచ్చింది చెరసాలనుండి విడుదల చేయబడినదానిలా లోపలికి గబగబా వెళ్ళింది. ఎవర్ని చూడడానికీ మనస్కరించలేదు. తన గదిలోకి వెళ్లి కూర్చుని "టైమ్" పత్రికతీసి పేజీలు తిరగేస్తోంది మనసేదో తర్కిస్తోంది కొంతసేపటికి అందరూ ఆ గదిలోకి వచ్చారు.

"ఏం లీలా! నీకు పరమ తృప్తికదూ? పట్టుదలతో నీ కోర్కెను సాధించుకున్నావ్!" అన్నారు రాఘవయ్యగారు వెయ్యిమీటర్ల పందెంలో పరుగెత్తి ప్రథమ స్థానం పొందినవాని పోజులో.

"తృప్తి కేమిట్రా కొంతి? రాళ్లను కరగించేటటువంటి దాని ప్రార్థనలను విని భగవంతుడు కనికరించి, దాని నాథుణ్ణి మూడు రెట్లుగా పంపించాడు"—మేనత్త భలోక్తి

"ఓ విషయం గుర్తుంచుకోవోయ్ రాఘవా! అల్లుడిగారికి 'ఫర్నిచర్' సామాన్లు కొనేటప్పుడు, ఈ అంగళ్ళలో తళతళమని మెరుస్తూ నాజూకుగా వుంటాయ్ చూశావూ, వాటిని కొనేయ్ గలవ్ సుమీ! మాంచి 'టేక్‌వుడ్'తో దృఢంగా చేయమని 'స్పెషల్ ఆర్డర్' ఇచ్చెసెయ్ మరొక అంశం—'ఇంత చక్కటి భార్య దొరికిందికదా" అని అల్లుడుగారు ఇంకా బలవవలసిన 'చుటు' ఒకటి వుందని మరవకు!"—అని లెక్చరర్ అయిన మేనమామగారి లెక్చర్.

తన చెల్లెలూ, బావమరదుల హాస్యాన్ని అనుభవించింది ఒక్క రాఘవయ్యగారు మాత్రమే.

అప్పుడే అక్కడకొచ్చిన రామం - "మామయ్యా! విమానంనుంచి దిగగానే ఏదో కొందరు మల్లయుద్ధవీరులు మద్రాసు కొస్తారన్నానే - వారిలో ఒకరేమో అనుకున్నాను మన అల్లుణ్ణి చూసి! అల్లుడుగారేరీ అని వెతికాను అసలు, మీరే ఆయన్ని కనిపెట్టలేకపోయారు కదూ?" అని నవ్వాడు.

లీల ఈ మాటలపోటులను సహించలేకపోయింది ఎంతయినా, తన భర్తను వీళ్లిలా పరిహాసం చేస్తుంటే వూరుకోగలదా?

"ఎక్కువ నవ్వకోయ్ బావా! మళ్ళీ ఓ సంవత్సరంలోపల వారిని మీరు గుర్తుపట్టలేకుండా తయారు చేయలేకపోతే నా పేరు లీలకాదు" అని శపథం చేసింది రోషంతో.

"సరే సరే! వేళాకోళాలు విపరీతాలవుతున్నాయి ఈ శపథాలూ, రోషాలు—ఇవేమిటి? అందరూ వెళ్ళి భోజనాలు కానీయండి" అని రాఘవయ్యగారు సర్దేశారు

ఓ సంవత్సరం పరుగెత్తింది లీలా ఆమె భర్తా దీపావళికి ఢిల్లీనుండి వచ్చారు. చంద్రశేఖరాన్ని చూసి ఆశ్చర్యపడని ప్రాణిలేదు పెళ్ళిరోజున ఏనుగుపిల్లలా వున్న శేఖరం ఇప్పుడు ఉత్త 'ఎముకలూ-చర్మమూ'గా వున్నాడు. అతని రూపం, చూసినవారికి జాలిగొలిపేటట్లుంది. విజయగర్వంతో చూచింది - శ్రీమతి లీల బి. ఎస్ సి

"అల్లుడికేమిటే జబ్బా? ఇలా చిక్కిపోయారేం?" అని మేనత్త అడగడం విన్న ఆనందంతో లీల అర అంగుళం పెరిగి వుంటుందనుకోవచ్చు

"లీలా! చెప్పినట్లు చేసేశావే! ఏమిటి ఆ విద్య?" అని మొహం వెలవేస్తూ అడిగాడు రామం.

"ఇందులో విద్య ఏముంది! ప్రతీరోజూ తప్పకుండా ఉదయమూ సాయంత్రమూ యోగాసనాలూ, రెండు మైళ్ళు నడకా, మితమైన ఇంటిభోజనం - ఇంతకన్నా ఏం కావాలీ?" అంది తేలికగా లీల.

ఆరోజు రాత్రి డాబామీద పడుకుని రామంతో చెబుతున్నాడు శేఖరం తన చరిత్రను

"అబ్బాయ్! యోగాసనాలూ, పరుగులూ నన్నిలా సన్నగా చేసినాయని అనుకుంటున్నావ్ కదూ! అదంతా ఒట్టి భ్రమ



నాయనా భ్రమ!—ఇంతటికీ కారణం మీ మరదలి వంట....అయ్యో! ఏం వంటనుకున్నావ్! ఒక వాసనా రుచా?... మొదటి మాసంలోనే అన్నద్వేషం పుట్టిందోయ్ రేడియోల్లోనూ పత్రికలలోనూ దంపతి మొహం మెరుగని ప్రమదలు (మన పాలిటి ప్రమాదాలు) చెప్పే కూరలూ, బాత్ లూ- ఈవిడ చేస్తే వాటి పేర్లు విని ఆనందించవొచ్చు కానీ, నోటిలో వేసుకున్నప్పట్నుంచీ కడుపు కలియబెడుతుందోయ్! ఈవిడ త్రాసు తీసుకుని, విటమిన్లూ, కెలోరీలూ, లెక్కకట్టి చేసిన వంటలు నన్నిలా చేసినయ్

తాను రాగానే వంటమనిషిని తరిమేసింది. 'నీకెందుకు ఈ కష్టం హాయిగా తిని

చేయి జారిన లక్ష్మి

లక్ష్మణరావు దగ్గర్నించి ఉత్తరం వచ్చిందంటే నే అనుకున్నాడు, ఏదో విశేషముందని. దాంతోపాటు శుభలేఖ కూడా వుందిట. కృష్ణమూర్తి మరింత ఆశ్చర్యపడ్డాడు. బజారునుంచి వచ్చి ఇంట్లో కాలు పెట్టగానే చెల్లెలు ఎదురుగుండా వచ్చి "నీకు లక్ష్మణరావు దగ్గర్నించి ఉత్తరం-శుభలేక వచ్చాయిరా అన్నాయ్" అని చెప్పి లోనికివెళ్ళి తెచ్చిచ్చింది - ఓ కవరు, ఓ బుక్ పోస్టు కవరు. ఒకటి శుభలేఖని తెలుస్తూనేవుంది. కవరు చింపి ఉత్తరం బయటికితీసి చదివాడు.

కృష్ణమూర్తికి—

ప్రియ మిత్రుడు వ్రాయునది ఏమనగా— ఎంతకాలంనుంచో కలలు కంటున్న ఆదర్శాలు ఈనాటికి నెరవేరుతున్నాయి. దానికంతటికీ నిన్నభినందిస్తున్నాను. వివాహానికి నువ్వు తప్పకుండా రావాలి. నువ్వు రాకపోయావంటే ఇక ఇంతటితో మన స్నేహం సరి. తెలుసుగా! ఎన్ని పనులున్నా నువ్వుమాత్రం తప్పించుకోడానికి వీల్లేదు. కుటుంబ సమేతంగా వస్తే ఇంకా మంచిది. ఈమాట మర్చిపోవుగా!? వుంటాను. ఇట్లు, నీ ప్రియమిత్రుడు, లక్ష్మణరావు—

ఇంతకూ పెళ్ళెవరిది? శుభలేఖ తీశాడు. పెళ్ళి లక్ష్మణరావుదేనట! శుభలేక, ఉత్తరం వేరువేరుగా వేయడంలో వుద్దేశ్యమేమిటి? అని ఆలోచించాడు. అసలు కృష్ణమూర్తికి ఈ వార్త అసత్యమని తోచింది. అతనికింత త్వరలో పెళ్ళవటానికి వీల్లేదే! అసలు లక్ష్మణరావూ, కృష్ణమూర్తీ కలిసి నాలుగు సంవత్సరాలు ఒకే ఊళ్ళో ఒకే గదిలో ఉంటూ చదివారు. శుభలేఖ వచ్చినప్పుడు కృష్ణమూర్తి అంతగా సందిగ్ధావస్థలోపడి, అసలు ఈవార్త నిజమా, అబద్ధమా అని

~~~~~~~~~~

"తిరునగర్"

~~~~~~~~~~

ఆలోచించడానికి కారణం, లక్ష్మణరావుతో ఓ వ్యవహారంలో తగుల్కొని సతమతమయ్యాడు. ఇంతలో బి. ఏ ఫైనలియరు అయిపోయి లక్ష్మణరావు వాళ్ళవూరెళ్ళాడు. ఆ రోజు కృష్ణమూర్తి లక్ష్మణరావును రైలెక్కించి "అబ్బ! వదిలిందిరా బాబూ జిడ్డు వ్యవహారం" అని గుండె సర్దుకున్నాడు కూడా!

ఓరోజు రూమ్‌లో ఖులాసాగా కబుర్లు చెప్పుకొంటూ "బాగా డబ్బుగల సంబంధం చేసుకోవాలోయ్ మా నాన్న నాకోసం ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నాడు! మా కుటుంబం చాలా పెద్దది. ఏదన్నా అదృష్టం కలిసివస్తే బావుండును" అన్నాడు లక్ష్మణరావు.

"బాగానే వుంటుంది గానీ దొరకదోయి నాయనా! అందరికీ వుంది - పెద్ద నీ ఒక్కడికేనా ఏం డబ్బుగల సంబంధం వస్తే బావుండేది" అన్నాడు కృష్ణమూర్తి మాట వచ్చింది గనక.

"కాదు కాదు. పిల్ల ఎలా వున్నా నాకేమీ పర్వాలేదు. కట్నంమాత్రం ఎక్కువిస్తే చాలు. పిల్లలో ఏ లోపాలున్నా సరిపెట్టుగుంటాను. అందరికీ అలా సమ్మతం అవుతుందంటావా?" అన్నాడు లక్ష్మణరావు.

"పోవోయ్, అన్నీ కబుర్లు. డబ్బుకోసం నీవు ఆత్మని అమ్ముకుంటావా ఏం?" అన్నాడు కృష్ణమూర్తి, ఏ నవల్లో భావాన్నో పట్టుగుని.

"ఆత్మని అమ్ముకోవడ మేమిటోయ్ పిచ్చివాడా! డబ్బు లేంగే జీవితం ఎందుకసలు? అది వుంటే ఎన్ని లోపాలైనా సర్దుకుపోవచ్చు!"

కృష్ణమూర్తి స్నేహితుడి మాటలు అంత తేలిగ్గా నమ్మలేదు. ఇప్పుడిప్పుడే అతనికి ఒకో విషయంమీద ఒకవిధంగా నిర్ణీతమైన భావాలు ఏర్పడుతున్నాయి మిత్రుణ్ణి పరీక్ష చెయ్యడానికి పూనుకొని అందుకు ఓ అభూతకల్పన చేశాడు "పిల్ల ఎంత అందంగా లేకపోయినా డౌరీ ఎక్కువిస్తే చేసుకుంటా వన్నమాట!" అన్నాడు కృష్ణమూర్తి.

"ఓ! నే నామెతో సరిపెట్టుకోగల్ను" హామీ ఇచ్చాడు లక్ష్మణరావు.

"అయితే బెజవాడలో ఓ సంబంధం వుంది ఆ అమ్మాయికి ఓ కాలు సొట్టు - కన్ను మెల్ల - చేయి వంకరపోయింది - పై పెదవి తోసేసుకుని పళ్ళు బయటికి పొడుచుకొచ్చాయి; కాని తండ్రి మంచి ఆస్తిపరుడు. ఒక్కతే కూతురు. యాభై ఎకరాల పొలం - చాలా డబ్బు నిల్వవుంది. కాని వాళ్ళ దీదేశం గాదు. ఉత్తరహిందూస్థానం. వాళ్ళ కిక్కడా భూము లున్నాయిట. బెజవాడలో వాళ్ళకో మేడ వుంది. అప్పుడప్పుడు వచ్చిపోతూ వుంటారు. మా మేనమామకూ ఆయనకూ స్నేహం. మొన్న నేను వెళ్ళినప్పుడు అక్కడే వున్నారు వాళ్ళు. మా మామయ్యకు వుత్తరం వ్రాయమంటావా?" అన్నాడు కథ అల్లి.

లక్ష్మణరావు అంతా చెవులు నిక్కించి విని "నిజంగా నేనా?" అని కొంచెంసేపు దీర్ఘంగా ఆలోచించాడు.

"నే చెప్పలేదుటోయ్. డబ్బుకోసం నీ శరీరాన్ని అమ్ముకోలేవు" అన్నాను విజయం తనదేనన్నట్టు గర్వంగా కృష్ణమూర్తి.

"కాదోయ్" అడ్డుపడ్డాడు లక్ష్మణరావు. "మా మాష్టార్ని కలుసుకొని అడిగి చెపుతాను" అన్నాడు కృష్ణమూర్తి అప్పటికే తన విజయాన్ని స్థిరీకరించుకున్నాడు. తరవాతవాళ్ళిద్దరిమధ్యా సంభాషణేమీ నడవ

★ కోరిన వరుడు ★

కూర్చోక?' అని నేనెంత చాకచాక్యంగా బ్రతిమిలాడినా, 'బాగుంది! నేను చదివిన పుస్తకాలూ, విన్న రేడియో ప్రసంగాలూ వృధాపోవడమా! వంట అంటే ఏమో తెలియని ఈ వెధవలందరూ ఇష్టమొచ్చినట్లు అర్థంపర్థం లేకుండా చేసే వంటలన్నీ తిని ఒళ్ళు "పాడు"చేసుకుంటారా?' అని నిర్దాక్షిణ్యంగా తిరస్కరించి తాను వండడం మొదలుపెట్టింది.

"ఇలా చూడు రామం! నీవు పెళ్ళిచేసుకునేటట్లయితే - చేసుకోకుండా వుండడం ఉత్తమమూ, పూర్వజన్మ సుకృతమూ అనుకో—అయినా చేసుకుంటే - ఈ 'హోం సైన్సు' బి. ఎస్‌సీ. లున్నారు చూశావూ, ఆ కుమారీమణులవైపు పోకుసుమా! వేరే హిస్టరీ—బోటనీ, లిటరేచర్—దేన్నయినా చేసుకో. కానీ ఈ 'హోం సైన్సు' ప్రదేశాల్లు మాత్రం బహు అపాయకరములని గుర్తుంచుకో" అని స్వానుభవమున నేర్చిన సందేశాన్ని చాటాడు చంద్రశేఖరం ఆరోజు రాత్రి! ★